నిపుణ
నమస్తే తెలంగాణ
Telangana Today

గ్రూప్-1 ప్రిలిమ్స్ ప్రాక్టీస్ బిట్స్

1. క్రింది భారత సంస్థలను, అవి ఉన్న ప్రదేశాలను గుర్తించండి.
1. స్పేస్ అటామిక్ సెంటర్ a. త్రివేంద్రం
2. శాటిలైట్ ట్రాకింగ్ & రేడియేషన్ సిస్టమ్ b. కడపూరు
3. విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ c. అహ్మదాబాద్
A) 1-a, 2-b, 3-c
B) 1-c, 2-b, 3-a
C) 1-b, 2-c, 3-a
D) 1-b, 2-a, 3-c

2. జతపరచండి .
1. కీటకాల అధ్యయనం a. ఆంజియాలజి
2. రక్తనాళాల అధ్యయనం b. జెరంటాలజి
3. వృద్ధాప్య అధ్యయనం c. నిడాలజీ
4. పక్షి గూళ్ల అధ్యయనం d. ఎంటమాలజి
A) 1-d, 2-b, 3-a, 4-c
B) 1-d, 2-c, 3-b, 4-a
C) 1-d, 2-a, 3-b, 4-c
D) 1-b, 2-c, 3-d, 4-a

3. జతపరచండి.
1. నీడలో పెరిగే మొక్కలు a. క్రయోఫైట్స్
2. మంచులో పెరిగే మొక్కలు b. ఆక్సాలోఫైట్స్
3. ఆమ్ల నేలలో పెరిగే మొక్కలు c. లిథోఫైట్స్
4. రాళ్లపై పెరిగే మొక్కలు d. సియోఫైట్స్
A) 1-d, 2-a, 3-b, 4-c
B) 1-a, 2-d, 3-b, 4-c
C) 1-c, 2-a. 3-b, 4-d
D) 1-a, 2-b, 3-c, 4-d

4. జతపరచండి.
1. గాంధీజీ a) హిందుస్థాన్ టైమ్స్
2. ఫణిక్కర్ b) కామన్ వీల్
3. మోతీలాల్ నెహ్రూ c) నవజీవన్
4. అనీబీసెంట్ d) ఇండిపెండెంట్
A) 1-b, 2-d, 3-a, 4-c
B) 1-c, 2-d, 3-a, 4-b
C) 1-c, 2-d, 3-b, 4-a
D) 1-c, 2-a, 3-d, 4-b

5. జతపర్చుము.
1. బానిసత్వం రద్దు a) 1562
2. తీర్థయాత్రలపై పన్ను రద్దు b) 1563
3. జిజియా రద్దు c) 1564
4. హల్దీఘాట్ యుద్ధం d) 1576
5. బులంద్‌ర్వాజ నిర్మాణం e) 1579
A) 1-a, 2-b, 3-c, 4-d, 5-e
B) 1-e, 2-d, 3-c, 4-b, 5-a
C) 1-b, 2-c, 3-d, 4-a, 5-e
D) 1-b, 2-d, 3-a, 4-e, 5-c

6. జతపరచండి.
1. ప్రతాపరుద్ర యశోభూషణం a. గోన బుద్ధారెడ్డి
2. నృత్య రత్నావళి b. కేతన
3. దశకుమార చరిత్ర c. విద్యానాథుడు
4. రంగనాథ రామాయణం d. జాయపసేనాని
A) 1-c, 2-d, 3-b, 4-a
B) 1-a, 2-b, 3-c, 4-d
C) 1-c, 2-b, 3-a, 4-d
D) 1-b, 2-d, 3-c, 4-a

7. తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య మరణించిన రోజు ?
A) 27-July -1946
B) 4-July -1946
C) 4-June -1946
D) 27-June -1946

8. కింది వాటిలో సరికానిది?
A) లార్డ్ నార్త్ బ్రూక్ కాలంలో మధ్య బీహార్ బెంగాల్ లో తీవ్రమైన కరువు రావడంతో బర్మా నుంచి ఆహార పదార్థాలు తెచ్చి కరువు నివారణ చర్యలు చేపట్టాడు
B) లార్డ్ రిప్పన్ కరువు నివారణ చట్టం అమలు చేశాడు
C) లార్డ్ లిట్టన్ కాలంలో మద్రాసు, బొంబాయి, మైసూర్ రాష్ట్రాల్లో కరువు సంభవించింది
D) లార్డ్ డఫ్రిన్ కాలంలో సర్ రిచర్డ్ స్ట్రాచీ మొదటి క్షామ నివారణ కమిషన్‌ను నియమించాడు

9. 'ఓట్ ఆన్ అకౌంట్' అంటే ?
A) ఖాతా మీద రాజ్యసభ ఆమోదించిన ప్రతిపాదన
B) బడ్జెట్ సమర్పించడానికి ముందు ఆర్థిక మంత్రి సమర్పించిన ప్రతిపాదన
C) ఆర్థికమంత్రి ప్రసంగానికి సంబంధించిన ప్రతిపాదనను పార్లమెంటు సంయుక్త సమావేశం ముందుకు తీసుకురావడం
D) సమయానికి బడ్జెట్ ఆమోదం పొందకపోయినట్లయితే వ్యయాలకు సంబంధించి గ్రాంట్లను మంజూరు చేసే అధికారం పార్లమెంటుకు ఇవ్వడం

10. కింది జాబితాలను జత చేసి సరైన సమాధానం ఎంపిక చేయండి.
1. 37వ రాజ్యాంగ సవరణ a) ఆరో షెడ్యూల్ లో త్రిపుర
2. 49వ రాజ్యాంగ సవరణ b) కొన్ని కేంద్ర పాలిత ప్రాంతాలకు శాసన వ్యవస్థ
3. 58వ రాజ్యాంగ సవరణ c) హిందీలో రాజ్యాంగ ప్రచురణ
4. 77వ రాజ్యాంగ సవరణ d) ఢిల్లీకి దేశ రాజధాని హోదా
e) SC, ST లకు పదోన్నతులలో రిజర్వేషన్
A) 1-b, 2-a, 3-c, 4-e
B) 1-c, 2-d, 3-b, 4-a
C) 1-b, 2-d, 3-c, 4-a
D) 1-c, 2-a, 3-b, 4-e

11. కింది వాటిలో GST కి సంబంధించి సరికానిది.
(A) GST అమలు కోసం 101వ రాజ్యాంగ సవరణ చట్టం చేశారు
(B) Art. 279 A ప్రకారం GST కౌన్సిల్ ఏర్పాటు చేశారు
(C) IGST ని కేంద్ర ప్రభుత్వం మాత్రమే విధిస్తుంది
(D) IGST ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ విధించవచ్చు

12. కింది గిరిజన తెగలను జతపరచండి.
1. కోలాం a. బీహార్
2. కురుంబ b. మధ్యప్రదేశ్
3. బైగా c. మహారాష్ట్ర
4. అసుర్ d. తమిళనాడు
A) 1-a, 2-c, 3-b, 4-d
B) 1-c, 2-d, 3-b, 4-a
C) 1-c, 2-b, 3-d, 4-a
D) 1-c, 2-a, 3-b, 4-d

13. హర్ష చరిత్ర ఏ భాషలో రచించారు?
A) సంస్కృతం B) పాళి
C) ప్రాకృతం D) కన్నడం

14. బ్రిటిష్ ప్రభుత్వం లండన్‌లో మొదటి రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఎందుకు ఏర్పాటు చేసింది?
A) దేశ విభజనపై తుది నిర్ణయం చేయడానికి
B) గాంధీజీ ఒడంబడిక సంతకం చేయడానికి
C) నెహ్రూ నివేదికను చర్చించడానికి
D) సైమన్ కమిషన్ నివేదికను చర్చించడానికి

15. తెలంగాణలో 'బాలసంతుల' ఒక ?
A) నృత్య రూపకం
B) కుల సమూహం
C) తెలంగాణ బాల కళాకారులు
D) ఆదిలాబాద్‌లో ఒక తెగ

16. భూకేంద్ర మండలంలో ఉండే రసాయన పదార్థాలు?
A) సిలికాన్, అల్యూమినియం
B) సిలికాన్, మెగ్నీషియం
C) సిలికాన్, ఐరన్
D) నికెల్, ఐరన్

17. కింది రాష్ట్రాల్లో మూడు దేశాలతో సరిహద్దు గల రాష్ట్రాలను గుర్తించండి?
A) జమ్మూకశ్మీర్, పశ్చిమబెంగాల్, సిక్కిం & అరుణాచల్ ప్రదేశ్
B) పశ్చిమబెంగాల్, మణిపూర్, జమ్మూకశ్మీర్ & గుజరాత్
C) జమ్మూకశ్మీర్, త్రిపుర, సిక్కిం, పశ్చిమబెంగాల్
D) పశ్చిమబెంగాల్, నాగాలాండ్ జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్

18. కింది గ్రంథాల్లో దేనిలో వరంగల్లు వర్ణన చక్కగా వివరించారు?
A) రాజశేఖర చరిత్ర
B) కళాపూర్ణోదయం
C) క్రీడాభిరామం
D) నీలాంబరి చరిత్ర

19. రాష్ట్ర శాసనసభ సమావేశం కావడానికి కోరం ఎంత?
A) 30 మంది సభ్యులు లేదా మొత్తం సభ్యత్వంలో 10వ వంతు; ఏది ఎక్కువైతే అది
B) సభలోని మొత్తం సభ్యుల్లో సగం మంది
C) సభలోని మొత్తం సభ్యుల్లో 1/4వ వంతు
D) 10 మంది సభ్యులు లేదా మొత్తం సభ్యుల్లో 10వ వంతు; ఏది ఎక్కువైతే అది

20. ఓజోన్ పొర క్షీణతకు కారణం?
1. రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండీషనర్లు, ఫోమ్ బ్లోయింగ్స్, ఎయిర్ సోల్స్‌లలో క్లోరోఫ్లోరో కార్బన్లు. (వీటిని ప్రియాన్స్ అంటారు)
2. మంటలను ఆర్పే యంత్రాల్లో ఉపయోగించే హాలెన్స్
3. వాహనాలు, పరిశ్రమలు, సూపర్ జెట్ విమానాల నుంచి విడుదలయ్యే నైట్రోజన్ ఆక్సైడ్‌లు.
4. రసాయనిక క్రిమి సంహారక మందుల నుంచి వెలువడే క్లోరోఫ్లోరో కార్బన్లు, మీథేన్ వాయువులు.
A) 1 B) 1, 3, 4
C) 1, 3 D) పైవన్నీ

21. జతపరచండి.
భక్తి గురువులు	వృత్తులు
a) నామ్ దేవ్	1. మంగలి
b) కబీర్	2. నేతపని
c) రవిదాస్	3. దర్జీ
d) సేనా	4. చెప్పులు కుట్టేవారు
A) a-2, b-3, c-1, d-4
B) a-3, b-2, c-4, d-1
C) a-3, b-2, c-1, d-4
D) a-2, b-3, c-4, d-1

22. కింది వాటిలో అవాస్తవం?
A) సముద్ర గుప్తుడు - పులితో పోరాడుతున్న నాణేలు.
B) విక్రమాదిత్యుడు - సింహంతో పోరాడుతున్న నాణేలు.
C) కుమారగుప్తుడు - నెమలికి ఆహారం అందిస్తున్న నాణేలు.
D) స్కంద గుప్తుడు - ఏనుగుతో పోరాడుతున్న నాణేలు.

23. జతపరచండి.
1) సిర్పూర్ కాగజ్ నగర్ పేపర్ మిల్లు a) 1938
2) భద్రాచలం పేపర్ బోర్డు లిమిటెడ్ b) 1982
3) హైదరాబాద్ కెమికల్స్ ఫర్టిలైజర్స్ c) 1942
4) ఫర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా d) 1980
A) 1-a, 2-b, 3-c, 4-d
B) 1-b, 2-c, 3-a, 4-d
C) 1-b, 2-c, 3-d, 4-a
D) 1-c, 2-b, 3-d, 4-a

24. కింది వాటిలో సరైనది గుర్తించండి.
1) తెలంగాణ ఫారెస్ట్ అకాడమి - దూలపల్లి
2) ప్రాంతీయ అటవీ పరిశోధన కేంద్రం - ములుగు
3) తెలంగాణ బయోడైవర్సిటీ పార్కు- గచ్చిబౌలి
A) 1, 2 B) 3
C) 1, 3 D) 1, 2, 3

25. హుస్సేన్‌సాగర్‌లో ఉన్న బుద్ధుని విగ్రహ రూప శిల్పి ఎవరు?
A) ఉమా మహేశ్వర స్తపతి
B) గణపతి స్తపతి
C) మహానందన స్తపతి
D) రామానంద స్తపతి

26. తెలంగాణ పరిభాషలో వ్యవసాయ పదమైన 'చెలక' అంటే?
A) వర్షంపై ఆధారపడి సాగుచేసే పొలం
B) నీటివసతి గల భూమి
C) బంజరు భూమి
D) వరిపంట వేసే భూమి

27. ఇక్ష్వాకుల శాసనాలకు సంబంధించి సరైనది?
1) మంచికల్లు శాసనం - రుద్రపురుషదత్తుని ఓటమి
2) విషవట్టి శాసనం - వృత్తి పన్నుల విధింపు
3) నాగార్జున కొండ శాసనం - నాగళ్ళదానం
4) మైదవోలు శాసనం - ఇక్ష్వాకుల అంతం
A) 2, 3 B) 1, 2, 3
C) 1,3 D) 1, 2, 3, 4

28. జతపరచండి.
a) స్వయంభూ దేవాలయం 1) గణపతి దేవుడు
b) రుద్రేశ్వరాలయం 2) గంగాధరుడు
c) ప్రసన్న కేశవాలయం 3) రుద్రదేవుడు.
d) సహస్రలింగాలయం 4) ప్రోలరాజు
A) a-1, b-2, c-3, 4-d
B) a-4, b-3, c-2, d-1
C) a-3, b-4, c-1, d-2
D) a-2, b-1, c-4, d-3

29. తీజ్ పండుగను ఏ మాసంలో జరుపుకుంటారు?
A) మాఘ మాసం B) కార్తీక మాసం
C) శ్రావణ మాసం D) ఆషాఢ మాసం

30. కింది వారిలో గవర్నర్ చే నియమితులై, రాష్ట్రపతిచే తొలగింపబడేది ఎవరు?
A) రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి
B) రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడు
C) అడ్వకేట్ జనరల్
D) రాష్ట్ర విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్

31. జతపరచండి.
a.హెబియస్ కార్పస్ 1. వ్యక్తిని భౌతికంగా హాజరు పరచమని ఆదేశించడం
b.సెర్షియోరరీ 2. తన విధి నిర్వహించామని ప్రభుత్వాధికారిని ఆదేశించడం
c.మాండమస్ 3. ఒక వ్యక్తి చేసిన క్లెయిమ్ న్యాయబద్ధతను విచారించమని ఆదేశించడం
d.కోవారెంటో 4. తనపరిధులను అతిక్రమించవద్దని కిందికోర్టును లేదా న్యాయవ్యవస్థను ఆదేశించడం
A) a-1, b-4, c-3, d-2
B) a-4, b-1, c-3, d-2
C) a-4, b-1, c-2, d-3
D) a-1, b-4, c-2, d-3

32. రాజ్యసభ అధ్యక్షుడిని ఎవరు ఎన్నుకుంటారు ?
A) రాజ్య సభకు ఎన్నికైన సభ్యులు
B) రాజ్య సభ సభ్యులందరూ
C) పార్లమెంటుకు ఎన్నికైన ప్రజా ప్రతినిధులు
D) పార్లమెంటు సభ్యులందరు

33. డయాక్సిన్ (Dioxins) అనేది దేని నుంచి ఉత్పత్తి అవుతుంది?
A) న్యూక్లియర్ రియాక్టర్లు
B) విద్యుత్ కేంద్రాలు
C) ప్లాస్టిక్ వ్యర్థాలు
D) చక్కెర పరిశ్రమలు

34. ది గ్రేట్ వాల్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు పొందిన ఆరావళి పర్వతాల్లో కోటను నిర్మించింది.
A) రాణా ప్రతాప్ B) రాణా సంగుడు
C) రాణా కుంభుడు D) మాన్ సింగ్

35. ఢిల్లీ సుల్తాన్ నాటి ముఖ్య శాఖలు వాటి అధికారులను జతపరచండి?
a) మజుందార్ 1) పంట పొలాలను సర్వే చేయించి శిస్తు నిర్ణయించడం
b) ముస్లిఫ్-ఇ-మమాలిక్ 2) ఉత్తర ప్రత్యుత్తరాల మంత్రిత్వ శాఖ
c) దివాన్-ఇ-ఇన్షా 3) రైతు రుణాలను పర్యవేక్షించే అధికారి
d) దివాన్-ఇ-మస్తక్ రాజ్ 4) ఆడిట్ జనరల్
A) a-3, b-4, c-2, d-1
B) a-1, b-2, c-3, d-4
C) a-4, b-3, c-2, d-1
D) a-4, b-3, c-1, d-2

36. మహాత్మా గాంధీ హైదరాబాద్ పర్యటనకు వచ్చినపుడు దళితుల సమస్యల పై గాంధీని ప్రశ్నించి, గాంధీజీ వాడిన 'హరిజన' అనే పదాన్ని వ్యతిరేకించినవారు ?
A) గుంటిమల్ల రామప్ప
B) మాగుండి మల్లయ్య
C) సుబేదార్ సాయన్న
D) పీసరి వీరన్న

37. బోనాల జాతర సందర్భంగా బోనం ఎత్తుకున్న వాళ్ళపై నీడ కోసం నలుగురు మగవాళ్ళు తెల్లని చాందిని బట్ట నలువైపులా కప్పులా పట్టుకోవడాన్ని ఏమంటారు?
A) ఊరడి B) అడ్డబట్ట దాల్చటం
C) ఉల్లెడ D) ఉతారు పట్టడం

38. దక్షిణ భారతదేశంలోనే ఏకైక చిత్రగుప్తాలయం తెలంగాణలో ఎక్కడ కలదు?
A) జహీరాబాద్ (ఝరాసంఘం)
B) జహీరాబాద్ (జడిమల్కాపూర్)
C) రంగారెడ్డి (మాధన్న కొండ)
D) హైదరాబాద్ (పాతబస్తీ)

39. లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ (LPG) ప్రధాన వాయువులు?
A) మీథేన్, ఈథేన్, హెక్సేన్
B) మీథేన్, పెంటేన్, హెక్సేన్
C) ఈథేన్, ప్రొపేన్, బ్యూటేన్
D) మీథేన్, కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోజన్

40. అన్ని వైరస్ లలోనూ కనిపించే రసాయన పదార్థం?
A) ప్రొటీన్లు B) లిపిడ్లు
C) డీఎన్ఏ D) ఆర్ఎన్ఏ

41. వర్ణ అంధత్వం ఉన్న వ్యక్తి వేటి మధ్య తేడాను గుర్తించలేడు?
A) పసుపు, తెలుపు B) ఆకుపచ్చ, నీలం
C) ఎరుపు, ఆకుపచ్చ D) నలుపు, పసుపు

42. మేనత్త కుమార్తెను వివాహం చేసుకోవడం ఇక్ష్వాకుల కాలంలోని ఆచారం ఇది ప్రస్తుతం తెలంగాణాలో ఏ జిల్లాలో ఉంది?
A) ఆదిలాబాద్ B) నల్లగొండ
C) మహబూబ్ నగర్ D) ఖమ్మం

43. మానవ రక్తం పీహెచ్ విలువ ?
A) 6.6 B) 7.2
C) 7.4 D) 7.8

44. ఆటోమొబైల్స్‌లో హైడ్రాలిక్ బ్రేక్ పనిచేసే నియమం?
A) పాస్కల్ నియమం
B) ఆర్కిమెడిస్ నియమం
C) న్యూటన్ చలన నియమం
D) బెర్నౌలీ నియమం

45. కింది వాటిలో రాజ్యాంగబద్ధ సంస్థలు కానివి ?
1. వెనుకబడిన తరగతుల జాతీయ కమిషన్
2. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్
3. నీతి ఆయోగ్
4. జాతీయ మానవ హక్కుల కమిషన్
దిగువ ఇచ్చిన కోడ్‌ని ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.
A) 2, 3, 4 B) 1, 4
C) 3, 4 D) 1, 2, 3

46. కింది వాటిలో తప్పుగా జతపరచినది?
I. ఆర్టికల్ 352 - జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటన
II. ఆర్టికల్ 360 - కేంద్ర అధికారిక భాష
III. ఆర్టికల్ 343 - ఆర్థిక అత్యవసర నిబంధనలు
IV. ఆర్టికల్ 356 - రాష్ట్రాల్లో రాజ్యాంగ యంత్రాంగం వైఫల్యం
A) I, II & IV B) I & III
C) II & III D) IV మాత్రమే

47. ఆర్థిక అత్యవసర పరిస్థితికి సంబంధించి కింది ప్రకటనల్లో సరికానిది ?
A) పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించిన తర్వాత, ఆర్థిక అత్యవసర పరిస్థితి రాష్ట్రపతిచే రద్దు చేయబడే వరకు నిరవధికంగా కొనసాగుతుంది
B) ఆర్థిక అత్యవసర ప్రకటనను రాష్ట్రపతి ఎప్పుడైనా రద్దు చేయవచ్చు. అలాంటి ప్రకటనకు పార్లమెంటు ఆమోదం అవసరం లేదు
C) ఆర్థిక అత్యవసర ప్రకటనకు పార్లమెంటు ఉభయ సభల ఆమోదం అవసరం
D) ఆర్థిక అత్యవసర ప్రకటనను ఆమోదించే తీర్మానాన్ని పార్లమెంటులోని ఏ సభ అయినా ప్రత్యేక మెజారిటీతో ఆమోదించాలి

48. ద్రవ్య బిల్లు, సాధారణ బిల్లు గురించి కింది ప్రకటనలను పరిగణించండి, సరైన వాటిని గుర్తించండి.
1. ఆర్టికల్ 198 ప్రకారం, అసెంబ్లీ గరిష్ఠంగా ద్రవ్య బిల్లును స్వీకరించి తేదీ నుంచి 15 రోజుల వరకు నిలిపివేయవచ్చు
2. సాధారణ బిల్లు విషయంలో, శాసన మండలి గరిష్టంగా 3 నెలల వరకు బిల్లును ఉంచవచ్చు
A) 1 B) 2
C) 1, 2 రెండూ D) 1, 2 కాదు

49. సుప్రీంకోర్టు స్థాపనకు సంబంధించి, ఏ ప్రకటన సరైనది/సరైనవి?
1. కలకత్తాలో సుప్రీం కోర్ట్ 1773 నియంత్రణ చట్టం ద్వారా స్థాపించారు
2. హీరాలాల్ జే కానియా ఈ కోర్టు మొదటి ప్రధాన న్యాయమూర్తి
కింద ఇచ్చిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.
(A) 1 (B) 2
(C) 1 & 2 రెండూ (D) 1, 2 కాదు

50. 'గ్రామ న్యాయాలయ చట్టం'కి సంబంధించి, కింది వాటిలో సరైనది ?
1.చట్టం ప్రకారం, గ్రామ న్యాయాలయాలు సివిల్ కేసులను మాత్రమే విచారించగలవు, క్రిమినల్ కేసులు కాదు
2.చట్టం స్థానిక సామాజిక కార్యకర్తలను మధ్యవర్తులు/సయోధ్యదారులుగా అనుమతిస్తుంది
కింది కోడ్‌ని ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.
A) 1 B) 2
C) 1, 2 రెండూ D) 1, 2 కాదు

51. జతపరచండి.
అంశాలు	ఆర్టికల్స్
A. మున్సిపాలిటీల రాజ్యాంగం	1. ఆర్టికల్ 243Q
B. మున్సిపల్ వ్యవస్థలలో సీట్ల రిజర్వేషన్	2. ఆర్టికల్ 243T
C. రాష్ట్ర ఆర్థిక సంఘం	3. ఆర్టికల్ 243Y
D. మున్సిపాలిటీల వ్యవధి	4. ఆర్టికల్ 243U
A) A-3, B-4, C-1, D-2
B) A-1, B-2, C-3, D-4
C) A-3, B-2, C-1, D-4
D) A-1, B-4, C-3, D-2

52. రాష్ట్రంలో శాసన మండలిని రద్దు చేయడానికి లేదా సృష్టించడానికి ఒక రాష్ట్ర శాసన సభ ఒక తీర్మానాన్ని దేని ద్వారా ఆమోదించగలదు?
A) శాసనసభ సభ్యుల్లో 2/3 కంటే తక్కువ కాకుండా హాజరైన మెజారిటీ, ఓటింగ్
B) శాసనసభ సభ్యుల్లో 1/3 కంటే తక్కువ కాకుండా హాజరైన మెజారిటీ, ఓటింగ్
C) శాసనసభ మొత్తం సభ్యత్వంలో మెజారిటీ, హాజరైన, ఓటింగ్ చేస్తున్న సభ్యుల్లో 2/3 కంటే తక్కువ మెజారిటీ
D) రాష్ట్ర శాసనసభలో సాధారణ మెజారిటీ సభ్యులు

53. భారత రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్‌లో కింది వాటిలో ఏ రాష్ట్రం చేర్చబడలేదు?
A) మేఘాలయ B) త్రిపుర
C) అరుణాచల్ ప్రదేశ్ D) మిజోరం

54. రాష్ట్ర ఆదేశిక సూత్రాలకు సంబంధించి కింది ప్రకటనలను పరిగణించండి.
1. ఇవి శాసన, కార్యనిర్వాహక, పరిపాలనా విషయాల్లో రాష్ట్రానికి రాజ్యాంగపరమైన సూచనలు
2. ఇవి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మాత్రమే వర్తిస్తాయి, స్థానిక ప్రభుత్వాలకు కాదు
పై ప్రకటనలలో ఏవి సరైనవి?
A) 1 మాత్రమే B) 2 మాత్రమే
C) 1, 2 రెండూ D) ఏదీ కాదు

55. భారత రాజ్యాంగం ప్రకారం హెబియస్ కార్పస్ రిట్ జారీ చేసే అధికారం కేవలం వీరికి మాత్రమే ఉంది
A) హైకోర్టు B) సుప్రీంకోర్టు
C) సుప్రీంకోరు, హైకోర్టు
D) దిగువ కోర్టులు

56. 'సాయుధ తిరుగుబాటు' అనే పదం కింది ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?
A) 52వ సవరణ చట్టం 1985
B) 44వ సవరణ చట్టం 1978
C) 42వ సవరణ చట్టం 1976
D) 38వ సవరణ చట్టం 1975

57. దొడ్డి కొమురయ్య అమరత్వం తరువాత ప్రజల్లో ఉప్పొంగిన సమరోత్సాహాన్ని గ్రహించిన కమ్యూనిస్టు పార్టీ —ఆంధ్రమహాసభ అగ్ర నాయకత్వం ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కొన్ని లక్ష్యాలను కచ్చితంగా అమలు చేయాలని తీర్మానించింది. కింది వాటిలో సరైంది ఏది?
1. అన్ని రకాల నిర్బంధ చాకిరీ, అక్రమ నిర్బంధ వసూళ్లు వెంటనే నిలిపివేయాలి. నిర్బంధ లెవీ పన్ను చెల్లింపు విధానాన్ని నిరాకరించాలి
2. భూస్వాముల నుంచి కౌలుకు తీసుకొని సాగు చేసుకొంటున్న భూములను నిలబెట్టుకోవడమేగాక, భూస్వాములు అక్రమంగా స్వాధీన పర్చుకొన్న భూములన్నింటినీ తిరిగి ఆక్రమించుకోవడానికి కూడా ప్రజలను సంఘటితపరచాలి.
3. పెద్ద భూస్వాముల, దేశముఖ్ వద్ద గల ధాన్యం నిల్వలను స్వాధీనం చేసుకొని అవసరం ఉన్న గ్రామీణ పేద ప్రజలకు పంపిణీ చేయాలి.
(A) 1, 3 (B) 2, 3 మాత్రమే
(C) 3 మాత్రమే (D) 1, 2, 3

58. ఖాసిం రజ్వీ దాడులకు, నిజాం అసమర్థ పాలనకు వ్యతిరేకంగా, భూస్వామ్య వ్యవస్థ నిర్మూలనకు గాను 1947, సెప్టెంబర్ 11న కమ్యూనిస్టులు మరొకసారి అధికారికంగా తెలంగాణాలో సాయుధ రైతాంగ పోరాటానికి పిలుపునిచ్చారు. ఈ పోరాట ఆశయాలు కింది వాటిలో ఏవి?
1. భూస్వాముల, పోలీసుల, రజాకర్ల వద్ద ఉన్న ఆయుధాలను స్వాధీనపర్చుకోవడం
2. భూస్వాముల, ప్రభుత్వ బంజరు భూములను ఆక్రమించి పేద రైతులకు పంచడం
3. ఎలాంటి పన్నులు చెల్లించకుండా ప్రభుత్వాన్ని పూర్తిగా స్తంభింపచేయడం
4. ప్రజలను రక్షించడానికి జిల్లా, తాలూకా, గ్రామ స్థాయిల్లో రక్షణ గెరిల్లా దళాలను ఏర్పాటు చేయడం
(A) 1, 3 (B) 1, 2, 3, 4
(C) 3 మాత్రమే (D) 1, 2, 3

59. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భారత కమ్యూనిస్టుల మొదటి అతిపెద్ద రైతాంగ సాయుధ విప్లవం. ఇది సుమారుగా 16,000 చదరపు మైళ్ల విస్తీర్ణంలో సుమారు 3,000 గ్రామాలకు విస్తరించింది. సాయుధ పోరాట ముఖ్య ఫలితాలు కింది వాటిలో ఏవి?
1. వెట్టిచాకిరీ విధానంతోపాటు చట్ట వ్యతిరేక ముడుపులు, వసూళ్లు, లంచాలు, భూస్వామ్య విధానపు రకరకాల అణచివేతలు అంతం చేయబడ్డాయి
2. తెలంగాణాలో ప్రతి పల్లెలో కొంతమేరకు సామాజిక సమానత్వం సాధించబడింది
3. నిజాం నిరంకుశ, భూస్వామ్య పాలనను తుదముట్టించి, వ్యవసాయక కార్యక్రమాలను చేపట్టి లక్షల ఎకరాల భూమిని పునఃపంపిణీ చేశారు
4. ఉచితంగా పని చేయించుకొని వెళ్లగొట్టడమనేది నిషేధించబడింది. వ్యవసాయ కూలీలకు కనీస కూలీ రేటు ఖరారు చేయబడింది.
(A) 1, 3 (B) 1, 2, 3, 4
(C) 3 మాత్రమే (D) 1, 2, 3

60. తెలంగాణను పరిపాలించిన రాజులను వారి బిరుదులతో జతపరచండి.
I. 1వ బేతరాజు యువతి ప్రియుడు a. త్రివరనగర భువన
II. గౌతమీపుత్ర శాతకర్ణి b. అరిగజకేసరి
III. 2వ మాధవ వర్మ c. శతసహస్ర హాలక
IV. శ్రీ శాంతమూలుడు d. దక్షిణాది అశోకుడు
e. క్షత్రియ దర్పమాణమర్ధన
A) i-a, ii-c, iii-d, iv-e
B) i-c, ii-b, iii-a, iv-d
C) i-b, ii-e, iii-a, iv-c
D) i-a, ii-c, iii-e, iv-d

61. పురాతన జిల్లా పేరుకు సంబంధించి, తప్పుగా జతపరచబడిన దానిని గుర్తించండి
A) కరీంనగర్ – ఎలగందుల
B) మహబూబ్ నగర్ – పాలమూరు
C) ఆదిలాబాద్ – ఎదులాపురం
D) నిజామాబాద్ – మెతుకుదుర్గం

62. 'తెలంగాణ' అనే పదం ఎవరి కాలం నుంచి బహుళ ప్రచారం పొందింది?
A) కుతుబ్‌షాహీ యుగం B) కాకతీయ యుగం
C) ఖిల్జీ యుగం D) శాతవాహన యుగం

63. లీకాంబినెంట్ DNA టెక్నాలజీ (జెనెటిక్ ఇంజనీరింగ్) వీటిలో జన్యువులను బదిలీ చేయడానికి అనుమతిస్తుంది?
1. వివిధ జాతుల మొక్కల్లో
2. జంతువుల నుంచి మొక్కల వరకు
3. సూక్ష్మజీవుల నుంచి ఉన్నత జీవుల వరకు
పైన ఇచ్చిన ప్రకటనలలో ఏది సరైనది/సరైనవి?
A) 1 మాత్రమే B) 2, 3 మాత్రమే
C) 1, 3 మాత్రమే D) 1, 2, 3

1. B	2. C	3. A	4. D	5. A
6. A	7. B	8. D	9. D	10. A
11. D	12. B	13. A	14. D	15. B
16. D	17. A	18. C	19. D	20. D
21. B	22. D	23. A	24. D	25. B
26. A	27. D	28. B	29. D	30. B
31. D	32. D	33. C	34. C	35. A
36. D	37. C	38. D	39. C	40. A
41. C	42. C	43. C	44. A	45. C
46. C	47. D	48. B	49. A	50. B
51. B	52. C	53. C	54. A	55. C
56. B	57. D	58. B	59. B	60. C
61. D	62. A	63. D		

కె.భాస్కర్ గుప్తా
బీసీ స్టడీ సర్కిల్,
హైదరాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

యంగ్ ప్రొఫెషనల్స్...

ఐకార్-సెంట్రల్ టొబాకో రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **పోస్టులు:** యంగ్ ప్రొఫెషనల్ (I, II)
- **విభాగాలు:** ఫుడ్ ప్రాసెసింగ్, బయోకెమిస్ట్రీ, ఆర్గానిక్ కెమిస్ట్రీ
- **అర్హతలు:** సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 10
- **వెబ్‌సైట్:** https://ctri.icar.gov.in

ఎయిమ్స్‌లో..

ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 220
- **పోస్టులు:** జూనియర్ రెసిడెంట్
- **విభాగాలు:** బ్లడ్ బ్యాంక్, బర్న్ అండ్ ప్లాస్టిక్ సర్జరీ, కార్డియాలజీ, ఈహెచ్ఎస్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 15
- **వెబ్‌సైట్:** https://www.aiims.edu

పీహెచ్‌డీ ప్రోగ్రామ్...

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.

- **ప్రోగ్రామ్:** పీహెచ్‌డీ
- **విభాగాలు:** ట్రాన్స్‌లేషన్ స్టడీస్, ఇంగ్లిష్ లాంగ్వేజ్ స్టడీస్, హెల్త్ సైన్సెస్, మెటీరియల్ ఇంజినీరింగ్, నానో సైన్స్ అండ్ టెక్నాలజీ
- **సీట్ల సంఖ్య:** 34
- **ఎంపిక:** ప్రవేశ పరీక్ష, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా
-